క్లుప్తంగా

జగనన్నఆరోగ్య సురక్షను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న డాక్టర్ జనార్దన్‌రావు

సైదాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ జనార్దన్‌రావు కోరారు. స్థానిక పీహెచ్‌సీలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం మండల, గ్రామస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి వలంటీర్ తన పరిధిలోని ప్రతి ఇంటినీ ఆరోగ కార్యకర్తతో కలసి సర్వే చేసి, అవసరమైన వైద్యాన్ని అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో గిద్దలూరు వైద్యాధికారి శ్రీధర్, వైద్యులు శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు అన్ని వసతులు కల్పించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ గోను రాజశేఖర్

దక్కిలి: ప్రభుత్వాస్పత్రికి వచ్చే రోగులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంతోపాటు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని ఎంపీపీ గోను రాజశేఖర్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో మంగళవారం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పీహెచ్‌సీలకు ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను సక్రమంగా ఖర్చు చేయడంతోపాటుగా ఆస్పత్రులకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ప్రసన్నకుమారి, వైద్యులు హరిత, బిందు ప్రియాంక పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు



విద్యార్థులకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

దొరవారిసత్రం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి చైతన్య కంటి పరీక్షలు చేశారు. దృష్టిలోపం ఉన్న వారికి కళ్ల అద్దాలు ఉచితంగా అందజేసేందుకు సిఫార్సు చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దృష్టి లోపాలు రాకుండా ఉండాలంటే విటమిన్ ఏ కలిగిన ఆకు కూరలు, క్యారెట్ తదితర పోషకాహారం తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ లలిత్‌కుమార్, హెచ్‌ఎం ధనంజయ, సిబ్బంది సుధాకర్ పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి



మాట్లాడుతున్న ఎంఈఓ శైలజ

ఓజిలి: మండలంలో రెండో విడత నాడు–నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంఈఓ శైలజ అన్నారు. ఎమ్మార్సీలో మంగళవారం హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నాడు–నేడు రెండో విడతలో పాఠశాలలకు రూ.6.7 కోట్ల నిధులు మంజూరయ్యాయని చెప్పారు. ఈ పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ–2 చంద్రయ్య, ఏఈ చరణ్‌సింగ్ పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు



మాట్లాడుతున్న ఎంపీపీ శేఖర్‌రెడ్డి

పెళ్లకూరు: ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు చేపడుతున్నట్లు ఎంపీపీ శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్యాధికారులు, సిబ్బంది కలిసి ఇంటింటా సర్వే చేసి, ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు చేసి వ్యాధిగ్రస్తులకు అత్యుత్తమ వైద్యం అందిస్తున్నారన్నారు. మండల ప్రత్యేకాధికారి డాక్టర్ వేణుగోపాల్, జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, ఎంపీడీఓ సురేష్‌బాబు, డాక్టర్ ఉమ పాల్గొన్నారు.

ఎస్‌ఐకి సన్మానం



ఎస్‌ఐ సన్మానిస్తున్న దళిత నాయకులు

పెళ్లకూరు: స్థానిక ఎస్‌ఐ శ్రీకాంత్‌ను పునబాక గ్రామానికి చెందిన పలువురు దళిత నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఎస్‌ఐ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం మురళి, కుమార గాంధీ, చంద్ర, బెన్నీ తదితరులు పాల్గొన్నారు.

సహజంగా చదువులో రాణిస్తే ఆటల్లో వెనుకబడి ఉంటారు చిన్నారులు. దొరవారిసత్రం గురుకులం విద్యార్థులు ఇటు చదువులో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. అటు క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు. పాఠశాల, కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెడుతున్నారు. గురుకులం విద్యార్థుల ప్రతిభపై కథనం.



జిల్లాస్థాయిలో సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో అండర్–14 కార్యదర్శి వేణుగోపాల్(ఫైల్)

చదువులో మేటి.. ఆటల్లో లేరెవరు సాటి

- విద్యతోపాటు క్రీడల్లో రాణిస్తున్న గురుకులం విద్యార్థులు
- రాష్ట్రస్థాయిలో పలు పోటీల్లో ప్రతిభ
- జాతీయ స్థాయి గ్రాఫిలింగ్ పోటీల్లో సత్తా చూపిన విద్యార్థి



రాష్ట్రస్థాయి రెజ్లింగ్, సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ తిరుపతయ్య, పీఈటీలు



కుస్తీ విభాగం జాతీయస్థాయి గ్రాఫిలింగ్ పోటీల్లో కాంస్య పతకం సాధించిన కళాశాల విద్యార్థి రాజేష్(ఫైల్)

దొరవారిసత్రం: మండలంలోని మహాత్మా జ్యోతిరావుపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన గురుకుల సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు ఇటు చదువులోనూ, అటు క్రీడల్లోను ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువస్తున్నారు. వివిధ క్రీడా పోటీల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పలు క్రీడల్లో విజయం సాధిస్తూ సత్తా చాటుతున్నారు. గత మూడేళ్లలో రెజ్లింగ్, సాఫ్ట్‌బాల్, ఖోఖో, హ్యాండ్‌బాల్ రాష్ట్ర స్థాయిలో పాఠశాల, కళాశాల విద్యార్థులు రజిత, కాంస్య పతకాలను సాధించారు. ఏడాదిన్నర క్రితం ఢిల్లీలో జరిగిన జాతీయస్థాయిలో కుస్తీ విభాగంలోని గ్రాఫిలింగ్ పోటీల్లో సీనియర్ ఇంటర్ విద్యార్థి రాజేష్ సత్తా చాటి రజిత పతకం సాధించాడు.

వివిధ విభాగాల్లో అవార్డుల పంట

డీవీ సత్రం గురుకులం పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థులు 2020–21, 22 సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వం నెల్లూరు జిల్లా ఆత్మకూరులోని ఎస్‌ఆర్‌జే డిగ్రీ కళాశాల కేంద్రంగా నిర్వహించిన 65వ రాష్ట్రస్థాయి అండర్ 19, 14 రెజ్లింగ్ పోటీల్లో ఈ గురుకుల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు.

- జూనియర్ ఇంటర్ చదివే బీ పవన్‌కుమార్ (వెంకటగిరి) పాల్గొని, కాంస్య పతకం కైవసం చేసుకున్నాడు.
- జూనియర్ ఇంటర్‌కు చెందిన పీ భానుప్రకాష్, రెజ్లింగ్ పోటీల్లో పాల్గొని రజిత పతకం సాధించాడు.
- పదో తరగతి విద్యార్థి బీ రాజేష్, తొమ్మిదో తరగతి విద్యార్థి డీ లీలామోహన్, ఎనిమిదో తరగతి చదివే వీ వంశీకృష్ణ రెజ్లింగ్ పోటీల్లో రాష్ట్ర రజిత పతకం సాధించారు. – పదో తరగతి విద్యార్థి వై మనోజ్ రెజ్లింగ్‌లో కాంస్య పతకం దక్కించుకున్నాడు. అలాగే గతంలో విజయవాడ, విశాఖపట్నంలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ విభాగం (రన్నింగ్, రిలే రన్నింగ్, లాంగ్‌జంప్) పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

గత ఏడాది నాయుడుపేట, నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయిలో రెజ్లింగ్, ఖోఖో, ఫుట్‌బాల్, వాలీబాల్, క్రికెట్, సాఫ్ట్‌బాల్, హ్యాండ్‌బాల్ పోటీల్లో డీవీ సత్రం గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్–19 విభాగంలో జిల్లాస్థాయిలో సత్తా చూపి రాష్ట్ర పోటీలకు సీతారామ్, లీలామోహన్, మణిదీప్, హ్యాండ్‌బాల్‌కు రోహిత్, లీలామోహన్, ఖోఖో పోటీలకు అశోక్, రోహిత్, చందు, ఫుట్‌బాల్ పోటీలకు మహేష్, ప్రసాద్, పవన్, వాలీబాల్‌లో చందు, ప్రేమ్‌కుమార్, క్రికెట్‌లో భరత్, శంకర్ ఎంపికయ్యారు. అలాగే అండర్ –14 విభాగం సాఫ్ట్‌బాల్, రెజ్లింగ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఠాగూర్, రామ్‌చరణ్, సీతారామ్, పవన్, మణిదీప్ ఎంపికయ్యారు.

పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు

బీసీ గురుకుల పాఠశాలకు చెందిన పది, ఇంటర్ విద్యార్థులు రెండేళ్లలో ఉత్తమ ఫలితాలు సాధించారు. 2021–22లో పది ఫలితాల్లో 78 మంది విద్యార్థులకు 74 మంది పాసై, 94.87 శాతం సాధించారు. అలాగే జూనియర్ ఇంటర్ విద్యార్థులు 121 మందికి గాను 106 మంది పాస్ కాగా 90 శాతం ఉత్తీర్ణ సాధించారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్ విద్యార్థులు 106 మందికి అందరూ పాస్ కాగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. 2022–23లో పది విద్యార్థులు 77 మందికి గాను 76 పాస్ కాగా 99 శాతం సాధించారు. అలాగే ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 95 మందికి 83 మంది పాస్ కాగా 87.22 శాతం సాధించారు. సెకండ్ ఇయర్ విద్యార్థులు 147 మంది గాను 137 మంది ఉత్తీర్ణత చెందగా 91.20 ఉత్తీర్ణ శాతం సాధించారు.

విద్యతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహిస్తున్నాం



దొరవారిసత్రం బీసీ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహిస్తున్నాం. గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌లో పీఈటీ మాస్టర్లతో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. ఎప్పటికప్పుడు ప్రతి ఆటలోనూ మెళకవలు నేర్పించడంతోనే మా పాఠశాల, కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్నారు. మా పాఠశాల విద్యార్థులు గేమ్స్‌లో కానీ, స్పోర్ట్స్‌లో కానీ జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించి, గురుకుల పాఠశాలకు ఎంతో మంచి పేరు తీసుకువస్తున్నారు. అన్ని పాఠశాల విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

– ఎం తిరుపతయ్య, ప్రిన్సిపల్, బీసీ గురుకుల పాఠశాల, డీవీ సత్రం

ఉపాధి పనులు సద్వినియోగం కోవాలి



పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్

చిల్లకూరు: ప్రతి ఒక్కరూ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ తెలిపారు. మండలంలోని తొణుకుమాల అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఉపాధి పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ప్రతి కుటుంబానికి వంద రోజుల పనులు కల్పించేలా మస్టర్లను సిద్ధం చేస్తున్నారా? లేదా అని ఆరా తీశారు. ప్రతి కూలీకి వేతనాలు పూర్తిస్థాయిలో అందిస్తున్నారా, కొంత పట్టకుని ఇస్తున్నారా? అని కూలీలను అడిగి తెలుసుకున్నారు. అటవీ ప్రాంతంలో పనులు పెడుతున్నందున దూరం ఎక్కువ అవుతుందని దీని వల్ల ఆలస్యం కావడంతో ఎక్కువ పని చేసుకోలేక పోతున్నామన్నారు. దీనిపై స్పందించిన పీడీ తాను కూడా పని ప్రాంతంలోకి నడిచి వచ్చానని మూడు కిలోమీటర్ల దూరం ఉన్నట్లు గుర్తించానని, దీనికి ప్రత్యామ్నయం చూస్తామన్నారు. ఆయన వెంట ఏపీఓ గిరిబాబు ఉన్నారు.

నేడు క్రీడా పోటీలు

చిల్లకూరు: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయిలో క్రీడా పోటీలను బుధవారం నిర్వహించనున్నట్లు పోటీల మండల కన్వీనర్ పోలూరు శ్రీనివాసులు తెలిపారు. ఎమ్మార్సీలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ పోటీలకు 14 నుంచి 17 ఏళ్ల లోపు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు.

డీవీ సత్రంలో రేపటి నుంచి..

దొరవారిసత్రం: మండలం స్థాయిలో క్రీడా పోటీలు ఈనెల 14వ తేదీ నుంచి మూడు రోజుల పాటు డీవీ సత్రం బీసీ గురుకుల పాఠశాల, ఏకొల్లు జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానాల్లో జరుగుతాయని ఎంఈఓలు మునిశేఖర్, కృష్ణయ్య తెలిపారు. క్రీడా పోటీల నిర్వహణపై మంగళవారం పీఈటీ, పీడీలతో ఎమ్మార్సీలో సమావేశం నిర్వహించారు. వివరాల కోసం పీడీ వేణుగోపాల్ 80081 60810 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

సైదాపురంలో 15 నుంచి..

సైదాపురం: మండలంలో ఈనెల 15, 16 తేదీల్లో స్కూల్స్ గేమ్స్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ దయాకర్ తెలిపారు. సైదాపురం ఉన్నత పాఠశాలలో మంగళవారం అన్ని పాఠశాలల పీఈటీ, పీడీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నరసింహప్రసాద్, పీడీలు కోటేశ్వరరావు, రమేష్, షబ్బీర్, పెంచలప్రసాద్, శివకుమార్ పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పరిశీలించాలని వినతి



వినతి పత్రం అందజేస్తున్న సర్పంచ్ నారాయణ

చిల్లకూరు: కడివేడు రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి గుత్తావారి పాళెం గ్రామస్తులకు న్యాయం చేయాలని కమ్మవారి పాళెం సర్పంచ్ చిట్టేటి నారాయణ మంగళవారం తహసీల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ నాలుగు రోజులు కిందట కోట రహదారి పక్కనే వివాదస్పదంగా ఉన్న కడివేడు భూముల్లో సీలింగ్‌కు వదలిన వారి వారసులమంటూ కొంతమంది వచ్చి ఆక్రమణలకు ప్రయతిన్చారని, గ్రామస్తులు అడ్డుకున్నారన్నారు. తహసిల్దార్ మాట్లాడుతూ అన్ని రికార్డులు పరిశీలించిన అనంతరం ఉన్నతాధికారులు కు నివేదికలు పంపి, చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ప్రకృతి సేద్యంతో అధిక రాబడి



ప్రకృతి వ్యవసాయం విధానంలో విత్తనాలు నాటుతున్న సిబ్బంది

చిల్లకూరు: చిన్న సన్న కారు రైతులు తమకున్న కొద్ది పాటి పొలంలోనే నీటి వసతి ఉంటే ప్రకృతి వ్యవసాయం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చని ప్రకృతి వ్యవసాయం రీజినల్ టెక్నికల్ కోఆర్డినేటర్ రవిచంద్ర ప్రసాద్ తెలిపారు. మండలంలోని కడివేడు పంచాయతీ మల్లవరపు కండ్రిగలో మంగళవారం లక్ష్మి అనే మహిళా రైతుకు చెందిన 20 సెంట్ల భూమిలో 12 రకాల కూరగాయల విత్తనాలను విత్తారు. ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ఏటీఎం అనే విధానంలో కూరగాయ విత్తనాలు నాటుతామన్నారు. మా విత్తనాలు 20 రోజులు నుంచి కాపుకు వస్తాయని, అప్పటి నుంచి రైతుకు ప్రతి రోజూ ఆదాయం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగరానికి చెందిన మెంటర్ నరేంద్రరెడ్డి, మోడల్ మేకర్ వీరాగయ్య, మస్టర్ ట్రైనర్ తిరుమల, యూనిట్ ఇన్‌చార్జులు సుహర్లత, కృష్ణయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

డీఆర్వోతో ఆర్డీఓ భేటీ



డీఆర్వోకు మొక్క బహుకరిస్తున్న గూడూరు ఆర్డీఓ

గూడూరురూరల్: తిరుపతి జిల్లా నూతన డీఆర్వోగా బాధ్యతలు స్వీకరించిన పెంచలకిషోర్‌ను గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ మంగళవారం తిరుపతిలోని కలెక్టరేట్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా డీఆర్వోను సత్కరించి, పూల మొక్కను బహుకరించారు.

విజయవంతం చేయాలి

రాపూరు: మండలంలో ఈ నెల 30వ తేదీ నుంచి నిర్వహించనున్న ఆరోగ్యసురక్షను విజయవంతం చేయాలని ఎంపీడీఓ అప్పాజీ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అంగనవాడీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వైద్యులు రాజకుమారి, సూర్యధర్మేంద్ర, సుదర్శన్, అంజలి, సీడీపీఓ సునందన పాల్గొన్నారు.

కండలేరులో 13.212 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో మంగళవారం నాటికి 13.212 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయి గంగ కాలువకు 845 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 10, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 25, లోలెవల్ స్లూయిస్‌కు 50 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నట్లు చెప్పారు.

పనుల్లో అలసత్వం వద్దు

చిల్లకూరు(చిట్టమూరు): మండలంలో జరిగే ఉపాధి పనుల్లో అలసత్వం పాటించొద్దని డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ సూచించారు. మండలంలోని యాకసిరిలో జరుగుతున్న ఉపాధి పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఎంతమంది పనికి వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏపీఓ చెన్నయ్య ఉన్నారు.

జీ20పై అవగాహన



వివిధ దేశాల అధ్యక్షుల వేషధారణలో విద్యార్థులు

ఓజిలి: మండలంలోని చిలమానుచేను జెడ్పీ హైస్కూలులో మంగళవారం హెచ్‌ఎం అనసూయ జీ 20 సమ్మిట్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో జీ20 సమ్మిట్‌ను విద్యార్థిని, విద్యార్థులకు వివిధ దేశాల అధ్యక్షుల వేషధారణలో చక్కగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సమీర్, శ్రీనివాసులు, ప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు



నవరత్నాల పథకాల ముగ్గును పరిశీలిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న నేదురుమల్లి

వెంకటగిరిరూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరి మున్సిపాలిటీలోని 24వ వార్డులో మంగళవారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రజలు పొందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీస్తూ... ప్రభుత్వ లబ్ధిని వివరిస్తూ లబ్ధిదారులకు బుక్‌లెట్‌లను పంపిణీ చేశారు. వార్డులో నేదురుమల్లికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్ భానుప్రియ, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎన్ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్లు సీ ఉమామహేశ్వరి, ఎస్ బాలయ్య, జిల్లా సంయుక్త సహాయకార్యదర్శి సీ హరికృష్ణ, న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో కుల, మత పార్టీలకతీతంగా లబ్ధిదారుల అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరి రూరల్ మండలంలోని కలవలపూడి పంచాయతీలోని నీలకంఠపురం, చిన్నపరెడ్డిపల్లె గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామాల్లో ప్రజలు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిని వివరించి, లబ్ధిదారులకు బుక్‌లెట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్ సురేష్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు నాగయ్య, కే శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ బత్తయ్య, నేతలు వేణురెడ్డి, తిరుపాల్‌రెడ్డి, రమణయ్యనాయుడు, టి రాజారెడ్డి, మోహన్‌రెడ్డి, కె రమణారెడ్డి, శేఖర్‌రెడ్డి, సాయిమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పక్కా ఇళ్లు త్వరగా పూర్తి చేయించండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేటటౌన్: సూళ్లూరుపేట నియోజవర్గంలో పక్కాఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయించడానికి చర్యలు తీసుకోవాలని హౌసింగ్‌శాఖ అధికారులకు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సూచించారు. నాయుడుపేట ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో గృహనిర్మాణ శాఖ ఈఈ మోహన్‌రావు, డీఈ దశయ్య, ఏఈలతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజవర్గంలోని ఆరు మండలాలు, నాయుడుపేట, సూళ్లూరుపేట మున్సిపాలిటీల్లో జగనన్న కాలనీల్లో సుమారు ఏడు వేలకు పైగా పక్కాఇళ్ల నిర్మాణానికి స్థలాలు కేటాయించామన్నారు. మండలాల వారీగా ఏఈలు వారి కిచ్చిన లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణలకు ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందన్నారు. వాటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేసేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇప్పటివరకు ఇళ్ల నిర్మాణాలు చేపట్టని వారిని గుర్తించి, వారికి అవగాహన కల్పించి, ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. డిసెంబర్ నెలాఖరులోగా గృహప్రవేశాలు జరిపించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమాదేశంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ టీ సుబ్రహ్మణ్యంరెడ్డి, హౌసింగ్ ఏఈలు శ్రీనివాసులు, సత్యనారాయణ, కే మోహన్, షేక్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ నిబంధనల మేరకు టెండర్లు



మాట్లాడుతున్న డీపీటీఓ చెంగల్‌రెడ్డి

తిరుపతి అర్బన్: ఆర్టీసీ నిబంధనల మేరకు టెండర్లు ఉంటాయని డీపీటీఓ చెంగల్‌రెడ్డి అన్నారు. వెంకటగిరి, సూళ్లూరుపేట డిపో పరిధిలో ఖాళీగా ఉన్న ఆర్టీసీ స్థలాలను 15 ఏళ్ల పాటు లీజుకు ఇవ్వడానికి మంగళవారం తిరుపతి డీపీటీఓ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ రెండు డిపోల పరిధిలోని స్థలాలను దక్కించుకోవడానికి పలువురు వ్యాపారులు విచ్చేశారు. వారికి డీపీటీఓ ఆర్టీసీ నిబంధనలను వివరించారు. టెండర్ల తేదీలను త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు. ఆసక్తి ఉన్నవారు టెండర్లు వేయాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ భాస్కర్, డిప్యూటీ ఈఈ చెన్నకేశవరావు, వెంకటగిరి, సూళ్లూరుపేట డిపో మేనేజర్లు రాజవర్ధన్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

సంఘ బంధాల అభివృద్ధికి సీఎం కృషి

ఓజిలి: గ్రామీణ ప్రాంతాల్లోని పేద మహిళలు ఆర్థికాభివృద్ధి సాధనకు సంఘబంధాల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఏపీడీ ప్రభావతి అన్నారు. మంగళవారం మండల వెలుగు కార్యాలయంలో వీఓఏ, సీసీలతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సంఘ బంధాలు ద్వారా తీసుకున్న రుణాలను సభ్యులు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి ఏజీఎం హేమంత్‌కుమార్, ఏసీ మురళి, ఏపీఓ సింగన్న, ఏపీఎం నిర్మలమ్మ పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

నాయుడుపేటటౌన్: ముదిరాజ్‌ల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ నియోజవర్గాల వారీగా సమస్యలను తెలుసుకుని ప్రభుత్వానికి నివేదించి, పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ముదిరాజ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కొర్నా వెంకట నారాయణ ముదిరాజ్ పేర్కొన్నారు. నాయుడుపేటలోని ముదిరాజ్ సంక్షేమ సంఘం కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో 15 నుంచి 20 లక్షల మంది వరకు ముదిరాజ్‌లున్నారని, వారందరూ ఐక్యంగా ఉంటూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునే దిశగా పనిచేస్తున్నట్లు చెప్పారు. సూళ్లూరుపేట నియోజ వర్గానికి సంబంధించి నాయుడుపేటలో ముదిరాజ్‌లకు కమ్యూనిటీ భవనం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ మండల అధ్యక్షుడు గునిశెట్టి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం



అన్నదానం చేస్తున్న దాతలు

గూడూరురూరల్: పట్టణంలోని త్యాగరాజావీధిలో ఉన్న శ్రీకల్యాణ వీరభద్రస్వామి దేవస్థానంలో మంగళవారం భక్తులకు అన్నదానం చేశారు. ఉదయం స్వామివారికి విశేషాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన సేవా సమితి నిర్వాహకులు మునిమోహన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

చురుగ్గా భవనాల నిర్మాణం



ప్రారంభానికి సిద్ధంగా సచివాలయ భవనం

ఓజిలి: ఉపాధి హామీ పథకంలో భాగంగా సచివాలయాల భవన నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయి. మండలంలోని పది సచివాలయాల భవన నిర్మాణాలకు ప్రభుత్వం రూ.4 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో చిలమానుచేను, అత్తివరం, ఓజిలి, ఆర్మేనిపాడు, కర్రబల్లవోలు గ్రామాల్లో భవన నిర్మాణాలు పూర్తయ్యాయి. కురుగొండ, గ్రద్దగుంట, ఇనుగుంట, మాచవరం, వెంకటరెడ్డిపాళెం భవనాలు నిర్మాణం చురుగ్గా సాగుతోంది. శాశ్వత భవనాలు పూర్తి అయిన గ్రామాల్లో అధికారులు నూతన భవనాల్లో విధులను నిర్వహిస్తున్నారు.